
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నల్గొండ యాదాద్రి సూర్యాపేట
శనివారం 06 డిసెంబర్ 2025 పేజీలు 8

# ప్రతి పేద విద్యార్థి ఉపకార వేతనం పొందాలి



## అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలి
## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః ప్రతి పేద విద్యార్థి ఉపకార వేతనం పొందేలా అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆమె మండల విద్యాశాఖ అధికారులు, సంక్షేమ శాఖల అధికారులతో పాఠశాల విద్యార్థుల స్కాలర్షిప్ ల మంజూరు పై సమీక్ష నిర్వహించారు. వచ్చే శుక్రవారం నాటికి జిల్లాలో స్కాలర్షిప్ ల దరఖాస్తులు 30 శాతం దాటాలని ఆమె లక్ష్యాన్ని విధించారు. ఇందుకు ఎంఈఓ లు అంకితభావంతో పనిచేయాల్సిందిగా కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే తమ దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కులం ధ్రువపత్రం విషయంలో తహసిల్దార్లు జాప్యం లేకుండా సర్టిఫికెట్లు జారీచేయాలని ఆదేశించారు. బ్యాంక్ అధికారులు బ్యాంక్ అకౌంట్ ప్రారంభించే విషయంలో పూర్తి సహకారం అందించాలని, విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్ లను గ్రీన్ ఛానల్ ద్వారా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎల్ డి ఎం శ్రామిక్ ను ఆదేశించారు. ప్రత్యేకించి స్కాలర్షిప్ల కోసం ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ గ్రూపులో సమస్యలను పోస్ట్ చేయాలని చెప్పారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఎంతోమంది పేదవారు, కుటుంబంలో తల్లి లేదా తండ్రి లేని వారు స్కాలర్షిప్ల కోసం దరఖాస్తు చేసుకొంటున్నారని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ, సంక్షేమ శాఖల అధికారులు మానవతా దృక్పథంతో ప్రతి విద్యార్థికి స్కాలర్షిప్ వచ్చేలా పనిచేయాలని ఆమె కోరారు. రెవిన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శశికళ, ఎల్డీఎం శ్రామిక్, మండల విద్యాశాఖ అధికారులు ,సంక్షేమ శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఎన్నికలను అధికారులు బాధ్యతగా నిర్వహించాలి



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ః** అధికారులు గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, భాద్యతగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి నాయక్ సూచించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది కి ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సాధారణ పరిశీలకులు రవి నాయక్ నిర్వహించారు. కలెక్టరేట్ లోని విసి హాల్లో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు గురువారం ర్యాండమైజేషన్ జరిపించారు. మొదటి విడత ఎన్నికలు జరిగే ఆత్మకూరు ఎస్, సూర్యాపేట, జాజిరెడ్డిగూడెం, నాగారం, నూతనకల్, మద్దిరాల, తిరుమలగిరి, తుంగతుర్తి (మిగతా వార్త 2వ పేజీలో)

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ పథకాలు

## కాంగ్రెస్ అభ్యర్థులనే సర్పంచులుగా గెలిపించాలి
## రాష్ట్రరోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్:** తిప్పర్తి మండలం జొన్నలగడ్డ గూడెం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్దే ధ్యేయంగా ముందుకు పోతుందని ఆయన పేర్కొన్నారు.తిప్పర్తి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బద్దం రజిత-సుధీర్,జొన్నలగడ్డ గూడెం సర్పంచ్ అభ్యర్థి నామిరెడ్డి అనురాధ-వెంకట్రాంరెడ్డిలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు.
గ్రామపంచాయతీ ఎన్నికలుముగిసిన తర్వాతఅన్ని గ్రామాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. (మిగతా వార్త 2వ పేజీలో)

# క్రీడల వల్ల వ్యక్తిత్వ వికాసం

## శారీరక ధృడత్వం, మానసిక ధైర్యం, నాయకత్వ లక్షణం పెంపొందుతాయి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః** క్రీడల వల్ల వ్యక్తిత్వ వికాసం తో పాటు,శారీరక దృఢత్వం, మానసిక ధైర్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం ఆమె నల్గొండజిల్లా కేంద్రం సమీపంలోని కేంద్రీ య విద్యాలయం లో 15 వ వార్షికోత్సవ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. క్రీడల ద్వారా సహజసిద్ధంగా విలువలు, జట్టు భావన, పట్టుదల, కృషి సమయపాలనవిద్యార్థి భవిష్యత్తునుతీర్చిదిద్దుతాయని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లోనూ ప్రతిభ కనబరిస్తే సమగ్ర వికాసం సాధ్యమవుతుందన్నారు.ఓటమి,విజయాలను సమానంగా స్వీకరించే సంస్కారాన్ని క్రీడలు నేర్పుతాయని, అందుకే ప్రతి విద్యార్థి కనీసం ఒక క్రీడను అభ్యసించే అలవాటు చేసుకోవాలన్నారు.కేంద్రీయ విద్యాలయ పాఠశాలలో చదువుకోవడం చాలా అదృష్టమని, బాగా చదువుకొని అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలవాలని కోరారు. అంతకుముందు మార్చ్ ఫాస్ట్, రన్నింగ్, వాలీబాల్ క్రీడలలో పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ జి.శ్రీనివాసులు, యువజన క్రీడల అధికారి అక్బర్ అలీ, పిఈ టీ ఉత్కర్ష పాల్గొన్నారు.

# నమ్మకానికి మారుపేరు పోతు భాస్కర్

## అవకాశం వస్తే భాస్కర్ ను జెడ్పి చైర్మన్ ను చేస్తాం



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** గత 40 యేళ్ళుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రివర్యులు దివంగత నాయకుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ నమ్మకానికి, విశ్వాసానికి మారుపేరని, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లికొప్పుల వేణారెడ్డి అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ జన్మది నాన్ని పురస్కరించుకొని శుక్రవారం కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు దామన్న నాయకత్వంలో కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలకు అండగా ఉంటూ ఏ పదవి ఆశించకుండా దామన్న శ్రేయస్సు కోసం పని చేశామన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో మార్కెట్ చైర్మన్లను వేయాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్కు కమిటి చైర్మన్ విషయంలో భాస్కర్ తనకు సహకరించారన్నారు. 40 సంవత్సరాలుగా ఎలా కలసి కట్టుగా పని చేసుకుంటూ వస్తున్నామో అలాగే కాంగ్రెస్ నాయకులకు అండగా ఉంటూ దామన్న బౌతికంగా లేకున్నా ఆయన అందించిన స్పూర్తిని తీసుకొని పని చేస్తామన్నారు. ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ నాన్న దామోదర్ రెడ్డి వేణాన్న, భాస్కరన్నలు మనుషులు వేరైనా ముగ్గురు ఒకే ఆత్మగా ఉన్నారని అన్నారు. మా కుటుంబంలో ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఉమ్మడి కుటుంబంగా ఉన్నామని ఇప్పుడు కూడా అదే కొనసాగిస్తామన్నారు. వేణారెడ్డికి ఒక పదవి వచ్చింది భాస్కర్కు కూడా ఏదో ఒకటి చేయ్యాలని దామన్న తలచారని దేవుడి ఆశీస్సులతో తప్పకుండా బాస్కం న్నకు పదవి వస్తుందన్నారు. నాన్న చనిపోయిన నాటి నుంచి గతంలో ఎలా ఉన్నా రో ఇప్పుడు' కూడా నాతో అలాగే ఉన్నారని పెద్దన్నలుగా ఉండి అన్ని విషయాల్లో సలహాలు ఇస్తూ నాకు అన్నలు లేని లోటు దామన్న లేని లోటు వీరి లో చూసుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వం పక్షాన, కాంగ్రెస్ పార్టీ తరపున దామన్న కొట్లాడినట్లు భాస్కర్ కోసం కూడా కార్యకర్తల తరపున కొట్లాడి అవకాశం వస్తే జిల్లా పరిషత్ చైర్మ న్ ను చేస్తానన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

.గత 10 ఏండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని ఎద్దేవ చేశారు.పేద ప్రజలకు ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు.బతుకమ్మ చీరల పేరిట 60 రూపాయల నాసిరకం చీరలను మహిళలకు ఇచ్చిందని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు మంజూరు చేసిందని అన్నారు.అదేవిధంగా మహిళ లందరికీ నాణ్యమైన ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభి వృ ద్ధికి ప్రజలు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్,డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల రవీందర్ రెడ్డి,తిప్పర్తి మాజీ సర్పంచ్ లు మోష,రొట్టెల రమేష్,మాజీ ఎంపీటీసీలు కిన్నెర అంజి, ఎల్లయ్య,ఇండ్లూరు సర్పంచ్ అభ్యర్థి పాప కంటి సైదులు, సర్వారం సర్పంచ్ అభ్యర్థి మర్రి నరస య్య,శిలార్మియా గూడెం సర్పంచ్ అభ్యర్థి కొత్తపల్లి శ్రీనివాస్,జంగి రెడ్డిగూడెం సర్పంచ్ అభ్యర్థి దాసరి జానయ్య,తాందార్ పల్లి సర్పంచ్ అభ్యర్థి కారే శ్రీరాములు,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికలను అధికారులు బాధ్యతగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

మండలాల్లో లోని ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు,ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, సిబ్బందికి పోలింగ్ విధులను కేటాయించారు. జిల్లాలో మొదటి విడత లో 159 గ్రామ పంచా యతీల సర్పంచ్, 1442 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ సిబ్బంది కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులు 1683, ఓ.పీ.ఓలు 2260 పోలింగ్ కోసం ర్యాండమైజేషన్ జరిపారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, జడ్పీ సి ఈ ఓ వి వి అప్పారావు,డీపీఓ యాదగిరి, డి ఎల్ పి ఓ నారాయణ రెడ్డి, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మూడో విడత నామినేషన్ల పర్వం

**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండల వ్యాప్తంగా 36 గ్రామ పంచాయతీలకుగాను 9 నామినేషన్ సెంటర్లలో మూడో విడత చివరి రోజు నామినేషన్లు ముగిశాయి. . గొల్లపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పరమేష్ యాదవ్ కురుమేడు గ్రామపంచాయతీ ఆఫీస్ లో నామినేషన్ వేశారు. అదేవిధంగా కురుమ పెల్లి గ్రామంలో రవిశంకర్ రెడ్డి నామినేషన్ వేశారు. ప్రశాంత్ పురి తండాకు చెందిన కేతావత్ .కిషన్ కురుమేడు గ్రామపంచాయతీలో నామినేషన్ వేశారు. చింతపల్లి మండలంలోని తక్కలపల్లి గ్రామపంచాయతీలో విచిత్ర పరిస్థితి ఏర్పడింది. సర్పంచ్ అభ్యర్థి ఎస్టీ . (ఎరుకల )రిజర్వ్ కావడంతో అంజయ్య ఒక్కడే నామినేషన్ వేశారు. కానీ వార్డు నెంబర్లకు విపరీతమైన పోటీ ఏర్పడ్డది. 8 వార్డు నెంబర్లకు కాను , ఒకటి ఎస్టి రిజర్వుడు, ఏడు వార్డు నెంబర్లకు మూడు పార్టీల వాళ్లు నామినేషన్ వేశారు. గోడకొండ్ల నామినేషన్ సెంటర్లో గోడకొండ్ల గ్రామానికి చెందిన అంగిరేకుల. గోవర్ధన్, మల్లోజు .జగన్, కాశగోని. వెంకటయ్య నామినేషన్ వేశారు. అదేవిధంగా 14 వార్డు నెంబర్లకు అభ్యర్థులు నామినేషన్ వేశారు. పోలేపల్లి రాంనగర్ లో పోలేపల్లి గ్రామానికి చెందిన పడకంటి సుమలత రాజు గౌడ్ నామినేషన్ వేశారు. అదేవిధంగా దొంతగోని .యాదమ్మ నామినేషన్ వేశారు. పాలెం తండా కు చెందిన నేనావత్. దశరథ, వార్డు నెంబర్లతో, అనుచరులతో కలిసి నామినేషన్ వేశారు.

## ఘనంగా ఏజే ఆర్ జన్మదిన వేడుకలు



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత పేద ప్రజలకు అండదండగా నిలిచే వ్యక్తి ప్రజలే నావాలం టూ ముందుకు పోతూ సామాజిక సేవలు ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించిన ఎలిమినేటి జంగారెడ్డి జన్మదిన వేడుకలు బందారపు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి ఏజేఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు మండల పరిధిలోని వివిధ గ్రామాల ఆయన చేసిన సేవా కార్యక్రమాలను కొనియాడారు రాబోయే రోజుల్లో ఆయన ఉన్నత శిఖరాలలో ఉంటారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో రెడ్ల రేపాక గ్రామానికి చెందిన పలువురు పాల్గొని జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

## గుండెబోయిన శారద నామినేషన్



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండల చామ్లేడు గ్రామంలో కాంగ్రెస్, సర్పంచ్ అభ్యర్థి గుండెబోయిన శారద-కిరణ్ కుమార్ యాదవ్ శుక్ర వారంనామినేషన్ దాఖలు చేశారు .శుక్రవారం రోజున గ్రామపంచా యతీ ఎన్నికలలో మూడవ విడత నామినేషన్లలో భాగంగా చామ్లేట్ గ్రామంలోని ఉమామహేశ్వర దేవా లయంలో పూజలు చేసి. భారీగా బైక్ ర్యాలీగా బయలుదేరి గుర్రంపోడ్ మండల కేంద్రంలో నామినేషన్ దాఖలు చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారుతదితరులుకాంగ్రెస్ నాయ కులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ద

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా సూదిని సునీత



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండలం పిట్టలగూడెం గ్రామాన్ని చెందిన సుదిని సునీత జగదీశ్వర్ రెడ్డి. శుక్రవారం రోజున సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది. గ్రామాని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సుదిని సునీత జగదీశ్వర్ రెడ్డి. తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.గ్రామ ప్రజలతో కలిసి గ్రామాభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు.గ్రామాభివృద్ధి దిశగా తాను చేసిన ప్రణాళికలను అమలు చేయడానికి ప్రజల ఆశీర్వాదం అవసరమని కోరారు.యువతలో ఉన్న ఉత్సాహం,గ్రామా భివృద్ధిపై ఉన్న మమకారం తనను ఎన్నికల రంగంలోకి తీసుకువచ్చిందని తెలిపారు.గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కష్టపడి పని చేస్తానని ఆయన తెలిపారు.మీ అమూల్యమైన ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆదరించండి.. అభివృద్ధి చేస్తా..



**సంస్థాన్ నారాయణపురం, మేజర్ న్యూస్:** తనను ఆదరించి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అన్నారు. మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలోభాగంగా మూడవరోజు శుక్రవారం నారా యణపురం మండల గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి సిపిఐ పార్టీ బలపరి చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి నామినే షన్ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తానని, అందరి సహ కారంతో గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చి దిద్దుతామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## నామినేషన్ ప్రక్రియ పరిశీలన



**చింతపల్లి, మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా ఎన్నికల అబ్జర్వర్ ఈరోజు కోర్ర .లక్ష్మీ .ఐఏఎస్ చింతపల్లి సాయిబాబాను దర్శించుకున్నారు.. కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బాబా సన్నిధిలో కొద్దిసేపు ఉండి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ట్రస్ట్ వాళ్లు సన్మానం చేసి మెమోంటో అంద జేశారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. పూజ అనంతరం చింతపల్లి క్లస్టర్ గ్రామపంచాయతీ నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ, జిల్లా పరిషత్ సీఈఓ నల్గొండ, డిపిఓ నల్గొండ, తహిసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో సుజాత, రెవెన్యూ అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సూర్య



# కొనసాగుతున్న బుజ్జగింపుల పర్వం

**కోదాడ, మేజర్ న్యూస్‌:** కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక కు ఇంకా ఉత్కంఠ కొనసాగుతుంది. ప్రతి గ్రామంలోనూ కొత్త, పాత నాయకుల పోటీతో ఉత్కంఠత నెలకొన్నది. ప్రతిపక్షాల నుంచి పెద్దగా పోటీ లేనప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే నాకే అభ్యర్థిత్వం కావాలంటే నాకే కావాలంటూ పోటీలు పడి నామినేషన్లు వేశారు. దీంతో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి సర్పంచ్ల అభ్యర్థుల ఎంపిక సవాలుగా మారింది. దీంతో గత మూడు రోజులుగా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, పిసిసి మెంబర్ చింతకుంట లక్ష్మీ నారాయణ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచులు బాబు, పారా సీతయ్య, బషీర్ ల తో మండలాల వారిగా,గ్రామాల వారిగా చర్చలు జరిపి గ్రామానికి ఒకే అభ్యర్థి నీ నిలబెట్టేందుకు బుజ్జ గింపులు కొనసాగిస్తున్నారు. కొన్ని గ్రామాలలో బుజ్జగింపులు ఫలిస్తున్న, మరి కొన్ని గ్రామా లలో ఫలించడం లేదు. కోదాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద హడావుడి నెలకొన్నది. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఉదయ నుండి రాత్రి వరకు మూడు రోజులుగా ఏకగ్రీవంగా అభ్యర్థులు ఎంపిక చేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. మరి కొన్ని గ్రామాలలో విచిత్ర పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెసు రెబల్ అభ్యర్థిగా తప్పనిసరిగా ఉంటాను అనుకునే వారితో బారాస, బిజెపి,వామ పక్షాలు మద్దతు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి. చిలుకూరు మండలం బేతవులు గ్రామపంచా యతీలో ఇదే రకమైన వాతావరణం నెలకొన్నది. కోదాడ



మండలం దొరకుంటలో టిడిపి బారాస పొత్తు పెట్టుకునే అవకాశం ఉంది. నేటితో నామినేషన్ల గడువు ముగియ నున్న డ%శీ%తో నామినేషన్లు వేసిన వారిలో ఉత్కంఠ నెలకొన్నది. ఒకపక్క పార్టీ అభ్యర్థిగా కోసం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో చర్చలు జరుగుతున్నప్పటికీ మరోపక్క నామినేషన్ వేసిన అభ్యర్థులు వారి అనుచరులు గ్రామాలలో ప్రచారాలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఏది ఏమైనా నేడు సాయంత్రం మూడు నాలుగు గంటల వరకు ఉత్కంఠ నెలకొన్న గ్రామాల అభ్యర్థు లు ఫైనల్ అయ్యే అవకాశం ఉంది.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహామండలపూజ



**కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్‌:** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గల శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్ప దేవాలయ సముదాయంలో శుక్రవారం అయ్యప్ప స్వామి మహా మండలపూజ మహోత్సవ కార్యక్రమాలను ఎంతో ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో మొదటగా మామిడి తోరణాలు, పథకావిష్కరణతో జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం గణపతి హోమం కార్యక్రమాన్ని అయ్యప్ప స్వామి దీక్షపరులు, భక్తులు, ఆలయ పెద్దలు, పురోహితులు ఘనంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి మహా అభిషేకంలో భాగంగా పంచామృత అభిషేకాలు, బస్మాభిషేకం, చందనాభిషేకం, కనకాభిషేకం వంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో భజన పరులు భక్తులు అయ్యప్ప స్వామి నామస్మరాలు మారుమ్రొగేలా కీర్తనలు పాడినారు. గణపతి, సుబ్రహ్మణ్య, అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలు ఆలయ పూజారులు నిర్వహించారు. తధానంతరం కుంకుమార్చన వంటి కార్యక్రమాలు సైతం నిర్వహించారు. స్వామివారికి పంచామృతాలతో నైవేద్యం అందించి తదానంతరం పూజా కార్యక్రమానికి హాజరైన అయ్యప్ప దీక్ష స్వాములకు, వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ పెద్దలు అధ్యక్షులు నాయిని మాధవరెడ్డి, కార్యదర్శి నీల లక్ష్మయ్య, గురుస్వాములు ప్రతాపరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఆలయ పూజారులు గణపతయ్య గారు, శివయ్య గారు తో పాటు గురు స్వాములు, అయ్యప్ప దీక్ష స్వాములు, భజన కీర్తనల స్వాములు ఇతరులు భక్తులు పాల్గొన్నారు.

## ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్‌:** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామి అమ్మవార్లకు నిత్య కైంకర్యాలు, అమ్మవారికి ఊ%శీ%జల్ సేవ పర్వాలను అర్చకులు శాస్త్రోక్తంగా చేపట్టారు.సాయంత్రం ఆలయంలో ఆండాళ్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ఉంజల్ సేవ నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు.వివిధ రకాల పూలతో, తులసి దళాలతో,పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు ఊంజల్ సేవలో, కొలువై ఉన్న ఆండాళ్ అమ్మవారికి హారతినిస్తూ కీర్తన చేశారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య మంగళవాయిద్యాల సన్నాయి మేళంనడుమ అమ్మవారికి ఉంజల్ సేవ మహోత్సవం కోలాహలంగా నిర్వహించారు.మొదటగా శ్రీ మన్యు సూక్త పారాయణం జరిపారు. ప్రత్యేకంగా బంగారంతో తయారుచేసిన 108 పుష్పాలను శ్రీవారి సన్నిధిలో ఉంచి వాటితో అర్చన జరిపారు. తిరువీధి సేవ అనంతరం అమ్మవారిని ఆలయంలోని అద్దాల మండపంలోని ఉయ్యాలలో శయనిపు చేయించారు. గంట పాటు వివిధ రకాల పాటలతో అమ్మవారిని కొనియాడుతూ, లాలి పాటల కోలాహలం కొనసాగింది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శ్రీ స్వామి అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం.23,50,134/-

## ఈశ్వర చారి ఆత్మహత్యకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలి



**మోత్కూర్,మేజర్ న్యూస్:**రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి దొంగ రాజకీయాలు చేసి రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చిందని మండల బీసీ జేఏసీ నాయకులు ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలను బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే ఎన్నికలకు వెళ్తామని రాష్ట్ర ప్రభుత్వం తెలియపరచి మళ్లీ పాత పద్ధతి చేపట్టడంతో సంగారెడ్డి జిల్లా పరిధిలోని బీసీ సామాజిక వర్గానికి చెందిన సాయి ఈశ్వర చారి అనే యువకుడు తీవ్ర మనస్థాపానికి గురై పెట్రోల్ పోసుకొని ఆత్మ బలిదానానికి పాల్పడ్డాడని చికిత్స పొందుతూ మృతి చెందారని తెలిపారు. ఉద్యమంలో ఎస్సీ ఎస్టీ బీసీ యువకులే ఆత్మహత్యలకు పాల్పడ్డారని , నేడు అదే తరహాలో. బీసీ బిడ్డలు ఆత్మ బలిదానాలు కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అవిశెట్టి ఆవలిమల్లు,కలిమెల నర్సయ్య, ఎడ్ల నరేష్ , పోచం సోమయ్య బయ్యని పిచ్చయ్య, చాపల అంజయ్య , జంగ శ్రీను, శివార్ల శ్రీనివాస్ యాదవ్ , అన్నెపు వెంకట్ , మోత్కూరి బ్రహ్మాచారి, మెంట నగేష్ పోలినేని, స్వామి రాయుడు, బొల్లు యాదగిరి, గొలుసుల దుర్గయ్య , సజ్జనం మనోహర్ , మన్యం మంజయ్య, పల్లపు సమ్మయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మహా పడిపూజ



**బొమ్మలరామారం, మేజర్ న్యూస్:**మండలంలో మర్యాల గ్రామంలో శ్రీ హరహర పుత్ర అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.18వ పడి గురుస్వామి మొకు మధుసూదన్ రెడ్డి, ఈదులకంటీ జంగారెడ్డి . గ్రామంలోని శివాలయం నుండి శోభయాత్ర చేపట్టి భూతనాధ అయ్యప్ప అన్నదాన క్షేత్రానికి చేరుకొని పంచామృతములతో అభిషేకం నిర్వహించారు. గ్రామ ప్రజలు మాలదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీనాధపురం గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం



**హాలియా, మేజర్ న్యూస్‌:** శ్రీనాథపురం గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి సీతమ్మ -వెంగల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థికి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి శాసనసభ్యులు జైవీర్ రెడ్డి లు శుభాకాంక్షలు తెలిపారు. మొత్తం గ్రామం లో 8 వార్డులు ఉండగా ఇప్పటివరకు 4 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, 2014 లో పోటీ చేసి స్వల్ప మెజారిటీ తో ఓడిపోయి 2025 లో విజయం సాధించిన మాల్ రెడ్డి సీతమ్మ - వెంగల్ రెడ్డి కీ శుభాకాంక్షలు. ఎన్నికల అధికారి అధికారికంగా ప్రకటించినారు. శ్రీనాథపురం గ్రామ ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలు నా మీద పెట్టిన నమ్మకాన్ని నిరూపిస్తూ ప్రజా సేవ న్యా యంగా చేస్తానని నాఎన్నికకు సాహపడిన ప్రజలకుకృతజ్ఞతలు తెలియపరుస్తున్నాను.

## మారేపల్లికి సబ్బండ వర్గాల మద్దతు



**రామన్నపేట, మేజర్ న్యూస్:** విద్యావేత్త, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొమ్మాయిగూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మారేపల్లి మల్లారెడ్డికి గ్రామంలో సబ్బండ వర్గాల మద్దతు లభించింది. టిఆర్ఎస్, సిపిఎం,సిపిఐ పార్టీల అభ్యర్థులు ఉపసంహరించుకొని మారేపల్లి మల్లారెడ్డికి పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే మారేపల్లి మల్లారెడ్డి గెలిస్తే గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు.

## ప్రచారం ప్రారంభించిన స్వతంత్ర అభ్యర్థి వెంకటయ్య

చింతపల్లి, మేజర్ న్యూస్‌: చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామానికి చెందిన కాశగోని. వెంకటయ్య గోడకొండ్ల గ్రామపంచాయతీలో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఈరోజు శుక్రవారం సాయంత్రం బిజెపి, టిడిపి బలపరిచిన స్వతంత్ర అభ్యర్థిగా గ్రామంలోని వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అక్కడినుండి సాగర్ హైవే మాల్ మార్కెట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వెంకటయ్య అనుచరులు, టిడిపి, బిజెపి కార్యకర్తలు, నాయకులు, మహిళలు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆశీర్వదించి తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా...

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:**నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం కొండపాక నీగూడెం కాంగ్రెస్ పార్టీ నుండి ఏడవ వార్డు అభ్యర్థిగా మామిడి చిన్న వెంకటరెడ్డి గుర్తు ( గ్యాస్ పొయ్యి )పై ఓటు వేసి అత్యధికంగా మెజార్టీతో గెలిపించాలని ఒక్కసారి అవకాశం ఇవ్వండి, అభివృద్ధి చేసి చూపిస్తానని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వ్యవసాయంపై కిసాన్ మేళా

**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి లో శుక్రవారం నాడు నిర్వహించిన ప్రపంచ మృత్తిక దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయంపై కిసాన్ మేళాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ. జి శ్రీధర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారని కే.వి.కే సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇన్చార్జ్ శ్రీ డి. నరేశ్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మొదటగా వ్యవసాయ ప్రదర్శనను శ్రీ.జి. శ్రీధర్ రెడ్డి గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు తర్వాత ప్రదర్శనలో ఏర్పాటు చేసిన డెమోస్ అని చూసి రైతులకు ఉపయోగపడే ప్రకృతి వ్యవసాయాన్ని తిలకించారు.వారు మాట్లాడుతూ నేలను (మట్టి) పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు అన్నారు,ఆరోగ్యకరమైన నేలలు ఆరోగ్యకరమైన నగరాలకు పునాది, భవిష్యత్ నాంది అన్నారు. రైతులు సేంద్రియ ఎరువులు జీవ సంబంధ పురుగు మందులు పచ్చిరొట్ట, జీవన ఎరువులు ఉపయోగించాలి. సమగ్ర వ్యవసాయ పద్ధతులను పాటించి నేల కోతను అరికట్టాలి. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా చేపట్టాలి. భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి. నేలను కప్పి ఉంచే పద్ధతిని అనుసరించాలి. పంట మార్పిడి, అంతరపంటలు, సాగు విధానాల కొనసాగింపుతో నేత కోతను అరికట్టవచ్చు అనిరసాయనక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇన్చార్జ్ శ్రీ డి. నరేశ్ మాట్లాడుతూ రైతులు కేవలం ఒకే రకమైన పంటలు వేసుకోకుండా సమగ్ర వ్యవసాయ విధానాలను పాటిస్తూ అధిక దిగుబడులను సాధించవచ్చని తెలిపారు. నేల సారవంతం తగ్గడానికి గల కారణాలు, నేల ఆరోగ్య పరిరక్షణకు పాటించవలసిన పద్ధతుల గురించి



తెలి పారు. అలాగే సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు అవలంబిస్తూ నేల ఆరోగ్యన్ని కాపాడుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో నేల పరిరక్షణకై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు భూసార ఆరోగ్య పత్రాలను పంపిణీ చేయడం జరిగింది. అలాగే సేంద్రియ వ్యవసాయం చేసే రైతులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్ రెడ్డి, కే.వి.కే శాస్త్రవేత్తలు డీ.నరేష్, సి.హేచ్. నరేష్, ఎ.కిరణ్, పి. అక్షిత్ సాయి, యన్ సుగంధి, నూతనకల్ మండల వ్యవసాయ అధికారి కే . మల్లారెడ్డి, కంప్యూటర్ ప్రోగ్రామర్ ఏ. నరేశ్, సూపర్డెంట్ ఉపేందర్, స్టెనో ఎం.సైదులు ఇఫ్కో జిల్లా మేనేజర్ ఏ. వెంకటేశ్, రైతులు మరియు వ్యవసాయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకత నైపుణ్యం వెలికితీతకు సైన్స్ ఎగ్జిబిషన్ దోహదం



**మోత్కూర్, మేజర్ న్యూస్:** విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకత, నైపుణ్యం వెలికి తీసేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ ఎంతగానో దోహదపడుతుందని నలగొండ జిల్లా మేత్రాసన అధిపతి బిషప్ థమన్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక సేక్రడ్ హార్ట్ హైస్కూల్ లో సైన్స్ ఎగ్జిబిషన్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థులు తయారు చేసిన 340 ప్రాజెక్టులను తిలకించి వారి నైపుణ్యానికి ముగ్ధుడై వారిని అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల నిర్వహణతో విద్యార్థుల ప్రతిభ మెరుగుపడుతుందని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు మంచి సైంటిస్ట్ గా ఎదగాలని ఆకాంక్షించారు. మండల విద్యాధికారి టి గోపాల్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నర్సింహారెడ్డి, పూర్వ ప్రిన్సిపాల్ ఫాదర్ ఎం బాలశౌరి, ఫార్మర్ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ నాగరపు లింగయ్య, పాఠశాల పూర్వ విద్యార్థి, సైంటిస్ట్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ పెట్రోలియం ప్రిన్సిపాల్ సూర్య మురళి తదితరులు ప్రదర్శనలను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పట్టణవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి పత్రం



**చిలుకూరు, మేజర్ న్యూస్:** కోదాడ పట్టణానికి చెందిన కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరగాలని, మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ధ్రువ కుమార్ కు శుక్రవారంఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, ఎం ఎస్ పి జాతీయ నాయకులు వంగూరు ఆనందరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ లుమాట్లాడుతూ, కర్ల రాజేష్ మాదిగ, మృత దేహానికి రి పోస్ట్ మార్టం నిర్వహించి చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని, రాజేష్ కుటుంబానికి కి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మల్లెపంగు సూరి బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి హుజూర్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ బచ్చలకూరి ప్రసాద్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు భానుచందర్, ఎం ఎస్ పి జిల్లా నాయకులు మేరీగ రామారావు మాదిగ, చిద్దెల శ్రీనివాస్ మాదిగ, గ్రామ శాఖ అధ్యక్షులు కాంపాటి రంజిత్ కుమార్ మాదిగ, అమరారపు శ్రీను మాదిగ, జిల్లా శ్రీను మాదిగ, మల్లెపంగు అశోక్ మాదిగ, , బొయిల్లా అశోక్ మాదిగ, నూక పంగు సతీష్ మాదిగ, సిద్ధల తరుణ్ మాదిగ, గజ్జి ప్రశాంత్ మాదిగ, గజ్జి వీరేందర్, కందుకూరి వెంకటయ్య మాదిగ, బోయిల్ల రాజేష్ మాదిగ, కందుకూరి కార్తీక్ మాదిగ, గిద్దె యశ్వంత్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాభివృద్ధికి కృషి చేస్తా



తుంగతుర్తి మేజర్ న్యూస్: గానుగ బండ ప్రజలు నన్ను సర్పంచిగా ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామములోని సమస్యలన్నీ పరిష్కరించి అభివృద్ధిలో ముందు ఉంచుతానని గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాతంగి వెంకటమ్మ అన్నారు. శుక్రవారం తుంగతుర్తి మండల పరిధిలోని గానుగ బండ గ్రామంలోవిలేకరుల సమక్షంలో మాట్లాడుతూ ప్రజలు తనను సర్పంచ్ గా గెలిపిస్తే తాను చేయు గ్రామ అభివృద్ధికి సంబంధించిన పనులను తెలిపినారు.వీధిలైట్లు వేయిస్తాం, త్రాగునీరు సమస్య తీరుస్తా, కోతులను కుక్కలను పట్టిస్తా, మురికి కాలువలు లేని వీధుల్లో మురికి కాలువలు వేయిస్తా, త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు మరియు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన అంతటి భాగ్యలక్ష్మి.



**సంస్థాన్ నారాయణపురం, మేజర్ న్యూస్:** మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలోభాగంగా మూడవరోజు శుక్రవారం నారాయణపురం మండల గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి బిజెపి పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అంతటి భాగ్యలక్ష్మి ర్యాలీగా బయలుదేరి నామినేషన్ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తనకు అవకాశం ఇచ్చి ఓటు వేసి గెలిపించాలని ఎల్లప్పుడు తాను ప్రజలకు ఓటర్లకు రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్రి నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు బిక్షపతి, తెలంగాణ బిక్షం, మాజీ సర్పంచ్ సిక్లమెట్ల శ్రీహరి, బిజెపి మండల పార్టీ నాయకులు సూరపల్లి శివాజీ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు వడ్డేపల్లి రాములు, సోమనబోయిన చంద్రశేఖర్, రాచకొండ గిరి, తదితరులు పాల్గొన్నారు.

## 8 వ వార్డు సభ్యులు రాపోలు లక్ష్మమ్మ ఏకగ్రీవం

**మునుగోడు,మేజర్ న్యూస్:** ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని రావిగూడెం 8 వ వార్డు సభ్యులు రాపోలు లక్ష్మమ్మ సారయ్య అన్నారు.శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏకగ్రీవం ఆయన వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మండలంలోని రావిగూడెం గ్రామ పంచాయతీ 8వ వార్డు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ధృవీకరణ పత్రం అందుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టు సేవ చేస్తానన్నారు. పారదర్శక పాలన ప్రతి ఇంటికి ప్రభుత్వ పదకాల ప్రయోజనాల అందుబాటు కోసం కృషి చేస్తాను అని తెలిపారు.గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఏకగ్రీవం కావడం పట్ల స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.పోరు, విభేదాలు కాకుండా గ్రామ అభివృద్ధి కోసం ఏకగ్రీవ నిర్ణయం తీసుకోవడం ఆనందంగా ఉందనీ స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## సేవ చేసే అవకాశం ఇవ్వండి.. గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను

మునుగోడు,మేజర్ న్యూస్:సేవ చేసే అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాననీకాశవారిగూడెం గ్రామం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బొల్లం రమేష్ ఓటర్లను అభ్యర్థించారు.శుక్రవారం ఆయన కాశవారిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తమ ప్యానెల్ వార్డు సభ్యులతో కలిసి తమ గుర్తు కత్తెర గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుని ఓటు మద్దతు కోరారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.పారదర్శక పాలనతో ప్రతి కుటుంబానికి సమాన న్యాయం కల్పిస్తున్నారు. గ్రామంలో ముఖ్యముగా తాగునీటి, రహదారులు,మురికి కాలువల సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. రైతులకు ప్రభుత్వం అందించే పథకాలు పూర్తి స్థాయిలో చేరేలా ఉండగా ఉంటానన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బొల్లం రమేష్ కు మద్దతు ప్రకటించారు.

## కోదాడలో మీసేవ కేంద్రం ఆకస్మిక తనిఖీ



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడలోని నాగార్జున లాడ్జి సమీపంలో ఉన్న మీసేవ కేంద్రాన్ని శుక్రవారం ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ (మీసేవ) కమిషనర్ టి. రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీ సేవలో సేవల నిర్వహణ, రుసుముల వసూళ్లు, టోకెన్ విధానం, డిజిటల్ రికార్డులు తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు.తనిఖీలో భాగంగా కమిషనర్ కేంద్రంలో ప్రజలకు అందిస్తున్న సేవలను వివరంగా ఆరా తీశారు. రిజిస్టర్ పరిశీలన, లాగిన్ రిపోర్టులు, పని వేళల్లో పారదర్శకత, వేగవంతమైన సేవలపై ఆయన సిబ్బందిని ప్రశ్నించారు.సర్వీస్‌లను సమయానికి అందిస్తున్న తీరు, ప్రజలతో సిబ్బంది సిబ్బందిప్రవర్తన, పని తీరు చూసి కమిషనర్ అభినందనలు తెలిపారు.ప్రత్యేకంగా కేంద్ర నిర్వాహకుడు ప్రవీణ్ ను అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఆయన వెంట కోదాడ ఆర్డిఓ సిహెచ్. సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, ఈడియం గఫూర్ అహ్మద్, డిస్టిక్ మేనేజర్ సైదా నాయక్, మీసేవ నిర్వాహకుడు కొదుమూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశువుల మరణాలపై పట్టింపేది?

**సంఘటన బాధ్యులను వెంటనే గుర్తించాలి**

**దోషులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి**

**బాలల హక్కుల పరిరక్షణ వేదిక, జిల్లా నాయకులు కొడారి వెంకటేష్**



**భువనగిరి ప్రతినిధిచ మేజర్ న్యూస్ః** జిల్లాలో నవజాత శిశువుల మరణాలు, సంక్షేమం పై సంబంధిత అధికారులకు పట్టింపులేదని బాలల హక్కుల పరిరక్షణ వేదిక ( సి ఆర్ పి ఎఫ్) జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండు సంవత్సరాలుగా జిల్లాలో నవజాత శిశువులను ఆరుబయట, చెత్తకుప్పల్లో, అటవీ ప్రాంతాల్లో వదిలి వేసే సంఘటనలు మానవత్వానికి మచ్చ తెస్తున్నాయని ఆయన అన్నారు. గతంలో తుర్కపల్లి మండలం లోని వేల్పల్లి వెంకటాపురం అటవీప్రాంతం లో శిశువును వదిలివేసిన సంఘటన, భువనగిరి జిల్లా కేంద్రంలోని రామస్వామి హెూటల్ ముందు నవజాత శిశువును కుక్క నోట కరుచుకుని తీసుకెళ్ళిన సంఘటన, బాబు జగ్జీవన్ రామ్ భవనం ముందు నవజాత శిశువును కుక్కలు కొరికి తిన్న సంఘటనలు , గురువారం భువనగిరి శివారులోని వెంచర్ లో మూడు రోజుల ఆడ శిశువును వదిలివేసిన సంఘటనలు చూస్తుంటే మనిషన్న వాడు మాయమై పోతున్నాడనిపిస్తుందని ఆయన అన్నారు. వీటికితోడు జిల్లాలోయదేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు, భ్రూణ హత్యలు, చట్ట విరుద్ధంగా అబార్షన్లు జరుగుతున్నా సంబంధిత అధికారులు సరియైన పద్ధతిలో స్పందించడం లేదని, సంఘటన జరిగిన సమయంలో మాత్రమే హడావిడి చేయడం, ఆ తర్వాత అంతా మామూలే అన్నట్టు వ్యవహరించడం విచారించదగ్గ విషయమని ఆయన అన్నారు. బాలల హక్కులు హరించే పై సంఘటనలకు కారణమైన వారిని ఇంతవరకూ గుర్తించకపోవడం, గుర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల భవిష్యత్తు లో మరిన్ని సంఘటనలు జరిగే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్- 20 ప్రకారం బాలలకు జీవిం చే హక్కు ఉందని, ఆ హక్కులను కాపాడటం కోసం మన సమాజంలో అనేక వ్యవస్థలు ఉన్నాయని, అవికూడా సంఘటనల పై సరియైన రీతిలో స్పందించడం లేదని ఆయన ఆరోపించారు. బాలల హక్కుల రక్షణ, సంరక్షణ కోసం అంగన్వాడీ వ్యవస్థ, ఆశా వర్కర్లు, చైల్డ్ లైన్, శిశు గృహ, బాల సదనం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీ డబ్ల్యూ సి), ఉమెన్ హబ్, సఖి, బాలల సంరక్షణ అధికారి (డి సి పి ఓ), జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి (డి డబ్ల్యూ ఓ), పోలీసు వ్యవస్థ (షీ- టీం, ఎస్వోటీ ), జిల్లా కార్మిక శాఖ, మరియు రెవెన్యూ శాఖల అధికారులు బాలల రక్షణ, సంరక్షణకు, వారి హక్కులు కాపాడుటకు కావలసిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన గొంగిడి మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః**శుక్రవారం రోజు మోటకొండూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అనంతరం వీరు మాట్లాడుతూ ఎన్నికలలో ఏ విధంగా ముందుకు పోవాలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఆలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమ వ్యక్తం చేశారు. అనంతరం మోటకొండూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వడ్డేబోయిన శ్రీలత కి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటును అమ్మొద్దు.. అభివృద్ధిని మరవద్దు..



**నూతనకల్,మేజర్ న్యూస్ః** మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం సాంస్కృతిక సారథి సూర్యాపేటజిల్లా కళాబృందం చే త్వరలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కళాజాత నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ ఓటర్లు మద్యం, మాంసానికి అమ్ముడుపోయి ఓటును అమ్ముకోకూడదని ,నిజాయితీగా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును యువతి,యువకులు వినియోగించుకోవలనీ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా,గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే అర్హుడైన అభ్యర్థిని ఎన్నుకొని గ్రామ అభివృద్ధి కోసం ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్, గంట బిక్షపతి,గడ్డం ఉదయ్, పల్లెల రాము,మాగి శంకర్,పాక ఉపేందర్,మద్దిరాల మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ,సిరిపంగి రాదు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ బాణాల భాస్కర్ రెడ్డి, చాంద్ పాషా, టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన జాన్ బి, జిల్లా యాదయ్య, జహంగీర్, రాములు, ఆంజనేయులు, అప్రోచ్, చుక్కయ్య, సుక్కయ్య, 50 మంది కుటుంబాలు 150 మంది కార్యకర్తలునకిరేకల్ శాసనసభ్యులు వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఆదరించి గెలిపిస్తే.. అభివృద్ధి చేస్తా



**వలిగొండ, మేజర్ న్యూస్ః** తనను ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి డాక్టర్ రాపోలు సహజ అన్నారు కాంగ్రెస్ బిజెపి పార్టీలు బలపరిచిన అభ్యర్థి సహజ శుక్రవారం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తానని అన్నారు అదేవిధంగా గ్రామంలో కోతుల బెడద అధికంగా ఉన్నందున తాను గెలవగానే కోతులను గ్రామంలో లేకుండా పట్టిస్తానని అన్నారు అలాగే భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయిస్తానని ఇంకా రేషన్ కార్డులు లేనివారికి రేషన్ కార్డులు పెన్షన్లు రోడ్లు లేని కాడ సిసి రోడ్ల నిర్మాణం డ్రైనేజీ సౌకర్యాన్ని చేపడుతానని సహజ అన్నారు విద్యావంతురాలునైన నన్ను ఆశీర్వదించి గెలిపించాలని ఎలాంటి అవినీతికి తావు లేకుండా అభివృద్ధి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బిజెపి పార్టీ నాయకులు పాలు రాజయ్య గోదా అచ్చయ్య బందారపు రాములు దేవరపల్లి భూపాల్ రెడ్డి రావుల పద్మా రెడ్డి దంతూరి పరమేష పాశంసత్తిరెడ్డి కొమురెల్లి ప్రవీణ్ రెడ్డి అనిల్ సునీల్ లింగస్వామి నాగేష్సూరి పాల్గొన్నారు

## ఓటు హక్కును అమ్ముకోకుండా బాధ్యతగా వినియోగించాలి



**ఆలేరు, మేజర్ న్యూస్:** ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో శుక్రవారం ఓటర్లలో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేకంగా ఓటర్ అవగాహనా మరియు చైతన్య కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భాగంగా మహిళా సంఘ సభ్యులు,విద్యార్థులు,ఉపాధ్యాయులు,గ్రామస్థులు భారీగా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ లో ప్రజల్లో ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ సి.ఈ.ఓ శోభారాణి పాల్గొనిన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలంటే బాధ్యతాయుతమైన నాయకత్వం చాలా అవసరం అని మంచి సర్పంచ్,వార్డ్ సభ్యులను ఎన్నుకోవాలంటే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సరైన విధంగా వినియోగించుకోవాలి.మన ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది అన్నారు. అలాగే ఎన్నికల సమయంలో కొందరు మద్యం,డబ్బు, బహుమతులువంటి ప్రలోభాలతో ప్రజల ఓట్లను కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తారు.కానీ మన జీవితాల్లో శాశ్వత మార్పు రావాలంటే,గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఓటు హక్కును అమ్ముకోకుండా,నిజాయితీ గల నాయకులను ఎన్నుకోవాలి.ఓటు అనేది మన హక్కు మాత్రమే కాదు,మన బాధ్యత కూడా అని మహిళలకు,విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరి చేత మేము మా ఓటు హక్కును తప్పకుండా వినియోగిస్తాము%ొ% అమ్ముకోము%ొ%మంచి నాయకుణ్ని ఎన్నుకుంటాము...అని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని,ఎన్నికల్లో చురుకుగా పాల్గొంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో డి.పీ.ఎం బాలరాజు,ఎం.ఆర్.ఓ ఆంజనేయులు,ఎం.పీ.డి.ఓ సత్యంజనేయ ప్రసాద్,ఏ.ఈ.ఆర్.డబ్ల్యూ.ఎస్ సుప్రియ,ఏపిఎం సత్యనారాయణ,పంచాయతీ సెక్రటరీ భాస్కర్,ఏఈఓ శివ, హెచ్ఎం వేణుగోపాల్, సిసి సభ్యులు సరస్వతి, శివకుమార్,వివోఎస్,మహిళా సంఘ సభ్యులు,విద్యార్థులు,పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదిన వేడుకలు



**భువనగిరి ప్రతినిధి మేజర్ న్యూస్:** మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదిన వేడుకలను శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఆయన జన్మదినం పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి రాయిగిరి లోని సహృదయ అనాథ ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి మంత్రి రాజనర్సింహ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఎన్నో ఏళ్లుగా సామాజికంగా ఉమ్మడి 59 ఎస్సీ కులాలలో ఉన్న అంతర్యాన్ని ఏబిసి వర్గీకరణ ద్వారా ఎస్సీల సమస్యను పరిష్కరించిన ధీరుడు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సృష్టికర్త వైద్య ఆరోగ్య మంత్రిగా యాదాద్రి భువనగిరి జిల్లాకు డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి జిల్లా ప్రజల మనసులో ఒక్క మంచిపేరు సంపాదించారని, ఆ యాదగిరి లక్ష్మి నరసింహ స్వామీ ఆశీస్సులు ఆయనకు ఎల్లప్పుడూ ఉంటుందని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్,ఎండి అఖిల్, హీరేకార్ శ్రీనివాస్, సామల రవీందర్, డాకూరి ప్రకాష్,కాల్య నాగరాజ్, ఓ బి సి పట్టణ అధ్యక్షులు,బత్తిని జితేంద్ర, పెంచికల పహాడ్ నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు సభ్యులు సిలువేర్ శ్రీను, నక్క పాండు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

## 77 సమస్యాత్మక గ్రామాలుగా గుర్తింపు
## డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి వెల్లడి



**కోదాడ, మేజర్ న్యూస్ః** కోదాడ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో రెండు మూడు విడతలలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు పట్టిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం కోదాడలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డివిజన్ పరిధిలో మొత్తం 77 గ్రామాలను సమస్యాత్మకంగా గ్రామాలను సమస్యాత్మక మైనవి గా గుర్తించినట్లు తెలిపారు.ఇతర రాష్ట్ర నుండి మన రాష్ట్రంలోకి ధాన్యం అనుమతులు లేకుండా రాకుండా ఆరు చెక్కు పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చెక్ పోస్ట వద్ద 24 గంటలు నిఘా పెట్టామన్నారు. ఇతర రాష్ట్రాలనుండి వస్తున్న ధాన్యం లారీలపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కేసులు నమోదు చేయడం జరుగుతుంది అన్నారు.జిల్లా సివిల్ సప్లయ్ అధికారుల తో సమన్వయం చేసుకుంటూ చేసుకుంటూ ధాన్యం అక్రమ రవానాను అడ్డుకుంటామన్నారు. ఇప్పటికే ఏడు లారీలు,ఒక్క ట్రాక్టర్ పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. పలు అంశాలపై ప్రజల్లో చైతన్యం కోసం గ్రామాలలో పోలీస్ కళాజాతల ద్వారా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

## మోటకొండూర్ సర్పంచ్ అభ్యర్థిగా జయమ్మ శ్రీనివాస్ నామినేషన్



**మోటకొండూర్, మేజర్ న్యూస్ః** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మోటకొండూర్ మండల కేంద్రం సర్పంచ్ అభ్యర్థి భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ, సిపిఎం పార్టీలు కూడా అభ్యర్థికి మద్దతు ప్రకటించాయి.అంతకుముందు మండల కేంద్రంలోని జెడ్పిఎచ్ఎస్ హైస్కూల్ నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయా పార్టీల శ్రేణులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన సభలో బీజేపీ, సిపిఎం, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతి నిధులు మాట్లాడారు. గ్రామ అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా ఐక్యంగా ముం దుకు వచ్చి అభ్యర్థిని గెలిపించాలంటూ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బిర్ల శంకర్, హేమందర్ గౌడ్,గంగపురం మల్లేష్,మాజీ జెడ్పిటిసి కొంత మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, మాజీ ఎంపీటీసీలు బుగ్గ పర్వతాలు, బాల్ద రామకృష్ణ, బీజేపీ నాయకులు రేగు మల్లేశం, మల్గా అశోక్, తండా కృష్ణ, సిపిఎం నాయకుడు బోలగాని జయరాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కుంచాల శ్రీనివాస్ రెడ్డి



**తుంగతుర్తి మేజర్ న్యూస్ః** అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోయేందుకు కృషి చేస్తానని అన్నారం టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుంచాల శ్రీనివాస్ రెడ్డి ప్రచారంలో దూసుకు పోతున్నారు.శుక్రవారం గ్రామంలో యువత గ్రామ ప్రజలతో మమేకమై ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అభివృద్ధికి ఓటేయాలని తన గుర్తు అయిన కత్తెరపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో సర్పంచిగా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామ యువత, సీనియర్ నాయకులు ప్రజలతో కలిసి ప్రచా రాన్ని ముమ్మరం చేస్తున్నారు. కార్యక్రమంలో దొంగరి శ్రీనివాస్, కడారి దాసు, కుంచాల వీరారెడ్డి, తన్నీరు యాదగిరి, చితలూరు సోమశేఖర్ ,గుండగాని వెంకన్న తదితర బి ఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వంగాల బాల నరసయ్య గౌడ్ 15వ వర్ధంతి



**వలిగొండ, మేజర్ న్యూస్ః** మండల పరిధిలోని గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వంగాల బాల నర్సయ్య గౌడ్ 15వ వర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై బాల నర్సయ్య గౌడ్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వంగాల బాల నర్సయ్య గౌడ్ గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు నేటి యువత రాజకీయాలలో నరసయ్య గౌడ్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పా టు చేశారు.ఆయన వెంట కుటుంబసభ్యులు వంగాలవెంకన్న, వంగాల రోహిత్ గౌడ్, వంగాల వాసు గౌడ్ రాష్ట్ర నాయకులు పైళ్ల రాజా వర్ధన్ రెడ్డి మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ పల్సం రమేష్ పనుమటి మమత మాజీ సర్పంచి వంగాల బిక్షపతి,పిఎస్సి ఎస్ చైర్మన్, బందుల రమేష్ రేగు మల్లేష్ నిడిగొండ వెంకటేష్ వంగాల ఆంజనేయులు రాజు మురళి సత్యనారాయణ, కాసుల కృష్ణ,వాసుదేవ్ గౌడ్, కాసుల వెంకన్న గౌడ్, ఎండి సలీం, ఆయన అభిమానులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా బెజవాడ సీతారాములు



**మునగాల, మేజర్ న్యూస్ :** మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామ పంచాయితీలో రాబోయే సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శుక్ర వారం సమావేశం జరిగింది. గ్రామంలోని పార్టీ కార్యకర్తలు, కీలక నాయ కులు కలిసి జరిగిన ఈ సమావేశంలో సర్పంచ్ అభ్యర్థిగా బెజవాడ సీతారాములు పేరును ఏకగ్రీవంగా ఖరారు చేశారు.అభ్యర్థి ఎంపిక ప్రక్రియలో ఆర్కట్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ సోమపంగు మోహన్ తదితర ప్రధాన నాయకులు సమన్వయం వహించారు. గ్రామ అభివృద్ధి, పల్లెప్రజల సంక్షేమం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు నేతలు తెలిపారు.అభ్యర్థిని కాంగ్రెస్ శ్రేణులు ఏక గ్రీవంగా సమర్థిస్తున్నట్లు వెల్లడించడంతో, గ్రామ ప్రజలు కూడ సీతారాములు కి మద్దతు తెలపాలని పార్టీ నాయకులు కోరారు. రేపాల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మార్చేందుకు అవకాశంఇస్తే కృషి చేస్తానని సీతారాములు తెలిపారు.

## డ్రై డే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం అవసరం



**సూర్యాపేట, మేజర్ న్యూస్ః** సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి ఆదేశాల మేరకు శనివారం స్థానిక 11వ వార్డులో 'డ్రై డే' కార్యక్రమాన్ని నిర్వ హించారు. దోమల పెరుగుదలను అరికట్టడం, జనాల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడం లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ “డెంగ్యూ, వైరల్ ఫీవర్స్ నివారణకు ప్రతి ఇంట్లోనూ వారానికి ఒక్కరోజు డ్రై డే పాటించడం చాలా ముఖ్యం. ఇంటి పరిసరాల్లో నిల్వ నీరు, ఖాళీ డబ్బాలు, ఉపయోగించిన టైర్లు, ఎసి ట్రేలు, కూలర్ నీరు వంటి చోట్ల దోమలు పెరిగే అవకాశం ఎక్కువ. దీంతో, ప్రజలంతా తమ ఇళ్లలోని నిల్వ నీటిని పూర్తిగా తొలగించి, డ్రై డేలో పరిసరాలను శుభ్రంగా ఉంచాలి” అని ప్రజలకు సూచించారు.ప్రమాదకర ప్రాంతాల్లో బ్లీచింగ్, యాంటీ-లార్వా ద్రావణం పిచికారీ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు అధికారి, జవాన్లు, పబ్లిక్ హెల్త్ వర్కర్స్, మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొని ప్రజలకు డ్రై డే ప్రాముఖ్యతను వివరించారు. “మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. ఒకరోజు డ్రై డే పాటిస్తే నెలలోనే దోమల పెరుగుదలకు అడ్డుకట్ట పడుతుంది. పట్టణం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి కుటుంబం చురుకుగా పాల్గొనాలి” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ యేనేపల్లి యాదగిరివార్డ్ అధికారి కె.నరేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లు వెంకట నరసింహారెడ్డి వర్ధంతి



**కోదాడ ,మేజర్ న్యూస్ః**కోదాడ పట్టణంలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ మల్లు వెంకట్ నరసింహ రెడ్డి 21వ వర్ధంతి ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.సందర్భంగా మల్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీకి పేద ప్రజల కోసం మల్లు వెంకట్ నరసింహ రెడ్డి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు,దాసరి శ్రీనివాస్, ఎం రామారావు, కే వెంకటేశ్వర్లు, జి సైదులు, జి ఉపేందర్ జి రాములు జి సురేష్ రాంబాబు వెంకన్న నాగరాజు పాల్గొన్నారు.

## కిష్టాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవం



**అనంతగిరి మేజర్ న్యూస్:** మండలంలోని కిష్టాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవం అయింది.కాంగ్రెస్ అభ్యర్థి కత్రం జ్ఞానందరెడ్డిని పార్టీలకతీతంగా గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామంలో సుమా రుగా 850 మంది జనాభా,8 వార్డులు ఉన్నాయి అయితే ఈ గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తానని అదే గ్రామానికి చెందిన కత్రం జ్ఞానేంద్రర్ రెడ్డి ముందుకు వచ్చారు.గ్రామ పెద్ద మనిషిగా అందరి సమస్యలు తెలిసిన వ్యక్తిగా ఉన్నందున ఆయనను సర్పంచ్ గా ఎన్నుకునట్లు ,ప్రజలు పేర్కొన్నారు. సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ వార్డు సభ్యులను సైతం ఏకగ్రీవంగా ఎన్ను కోవడం విశేషం.సర్పంచ్ గా ఎన్నికైన జ్ఞానేంద్రర్ రెడ్డి ను ప్రజలు అభినం దనలు తెలిపారు.పంచాయతీ పరిధిలోని అభివృద్ధికి,ప్రజల సమస్యల పరిష్కా రం లో తన వంతుగా కృషి చేస్తానని ఏకగ్రీవ సర్పంచ్ జ్ఞానేంద్రర్ రెడ్డి పేర్కొన్నారు.

# 108 అంబులెన్స్‌లో నిండు గర్భిణీకి సుఖ ప్రసవం

## మెడకు బొడ్డుతాడు చుట్టుకున్నా ప్రాణాలను రక్షించిన 108 సిబ్బంది



**ఆలేరు, మేజర్ న్యూస్:** ఆలేరు పట్టణానికి చెందిన సరిత అనే నిండు గర్భిణీకి శనివారం ఉదయం అకస్మాత్తుగా పురిటి నొప్పులు తీవ్రంగా రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే అత్యవసర వైద్య సేవల కోసం 108 అంబులెన్స్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేశారు.సమాచారం అందుకున్న వెంటనే ఆలేరు సమీపంలో విధుల్లో ఉన్న 108 సిబ్బంది హుటాహుటిన వారి నివాసానికి చేరుకున్నారు. గర్భిణీ పరిస్థితి అత్యంత కీలకంగా ఉండడంతో ఆలస్యమయ్యే అవకాశం లేకుండా ఆమెను అంబులెన్స్‌లోనే భువనగిరి వైపు తరలించడం ప్రారంభించారు.అయితే మధ్య మార్గంలోనే నొప్పులు మరింతగా పెరగడంతో తక్షణమే ప్రసవం జరగాల్సిన పరిస్థితి ఎదురైంది.ప్రత్యేకంగా,శిశువు మెడకు బొడ్డుతాడు చుట్టుకోవడం వల్ల ప్రసవం ప్రమాదకర దశలోకి చేరుకుంది.ఈ సమయంలో అంబులెన్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఈ.ఎం.టి వెంకటేష్ మరియు పైలట్ మహేందర్ రెడ్డి అత్యంత తమ వైద్య నైపుణ్యాన్ని ప్రదర్శించారు.అత్యవసర పరిస్థితుల్లోనూ తగిన జాగ్రత్తలతో,వైద్య ప్రమాణాల ప్రకారం అంబులెన్స్‌లోనే సుఖ ప్రసవం చేయడంలో సఫలమయ్యారు.ఇది సరితకు మూడో కాన్పు కాగా,ఈ సారి ఆమె పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది.ప్రసవం పూర్తయ్యాక బిడ్డను పరిశీలించిన సిబ్బంది శిశువు ఆరోగ్యం స్థిరంగా ఉందని నిర్ధారించగా, తల్లి-బిడ్డ ఇద్దరూ పూర్తిగా క్షేమంగా ఉన్నట్లు తెలిపారు.అనంతరం మరింత మెరుగైన ప్రథమ చికిత్స మరియు వైద్యపరీక్షల కోసం వారిద్దరినీ భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ సందర్భంలో సరిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అత్యంత క్లిష్ట సమయంలో వేగంగా స్పందించి మా కుటుంబాన్ని పెద్ద ప్రమాదం నుంచి బయటపెట్టిన ఈ.ఎం.టి వెంకటేష్,పైలట్ మహేందర్ రెడ్డి లకు మా కుటుంబం హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటుంది.వారి సమయస్ఫూర్తి,సేవాభావం లేకపోయి ఉంటే పరిస్థితి మరింత విషమించేదే అని అభినందనలు తెలిపారు

## ఓటర్ లిస్టు కాదు.. సమస్యల లిస్ట్ కావాలి



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** గ్రామ ప్రజల ఓటర్ లిస్టు తనకు ముఖ్యం కాదని గ్రామంలో ఉన్న సమస్యల లిస్ట్ కావాలని రామిడి వెంకట్ రెడ్డి అన్నారు. మండలంలోని అజిలాపురం గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిగా శుక్రవారం గ్రామంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. గ్రామ సమస్యల అభివృద్ధి కోసం పోరాడతానని వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రచారాన్ని ముమ్మరం చేసి ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలతో మమేకమవుతూ అభివృద్ధికి ఓటేద్దాం అనే నినాదాలతో గ్రామంలో తండాలో ప్రజలతో కలిశారు. తనను గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి దోహదపడతారని ఈ సందర్భంగా వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు దండేటికర్ అనసూయ అంజయ్య, లాలూ నాయక్, ముఖ్య కార్యకర్తలు, గ్రామ యువత, పాల్గొన్నారు.

## కార్మిక కుటుంబానికి చేయూత



**తిరుమలగిరి మేజర్ న్యూస్:** తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామంలో తాపే మేస్త్రికి గుండెపూరి భవన నిర్మాణ కార్మిక సంఘం చేయూత నిచ్చించి. గుండెపూరి గ్రామానికి చెందిన మేడిద జీవయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించడం తో వారి కుటుంబానికి గుండెపూరి భవన నిర్మాణ కార్మిక సం ఘం 5000రూపాయల ఆర్థిక సహాయం చేసింది. ఆ కుటుంబానికి ఎల్లవేళలా తోడు ఉంటామని హామీ ఇచ్చారు.భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు పాక మల్లేష్, బలిక వీరయ్య, కొమ్ము ఎల్లయ్య, బండారి రామ్మూర్తి, మహేష్, జానీ, వీరయ్య, రమేష్, సంగటి వెంకన్న లగవత్ వెంకన్న పాల్గొన్నారు.

## గ్రామాన్ని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దుతా



**మునుగోడు,మేజర్ న్యూస్:** గ్రామాన్ని మోడల్ గ్రామ పంచా యతీగా తీర్చిదిద్దుతా ఒక్క అవకా శం ఇవ్వండి అని మండలంలోని పులిపల్పుల గ్రామం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కంభం పాటి జ్యోతి వెంకటేశ్వర్లు ఓటర్లను అభ్యర్థించారు.శుక్రవారం ఆమె కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ప్యానెల్ వార్డు సభ్యులతో కలిసి గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటర్లతో మాట్లాడి తమ అభ్యర్థిత్వాన్ని మద్దతు ఇవ్వాలని కోరారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహ కారంతో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ ఆధ్వర్యంలోగ్రామ అభివృద్ధే నా లక్ష్యం అన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్గురి నరసింహ, పిఏసిఎస్ డైరెక్టర్ సింగం వెంకన్న,కాంగ్రెస్ మండల నాయకులు పందుల అంజయ్య, మాజీ ఎంపిటిసి బొల్గురి లింగయ్య, మాజీ వార్డు సభ్యులు కాగితం ఎంకన్న, వరంగంటి కృష్ణయ్య, బొల్గురి ఎల్లయ్య, ముక్కామల వెంకన్న పాల్గొన్నారు.

## దోచుకునే వాడు కాదు అభివృద్ధి చేసేవాడు లీడర్..!



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** ప్రతినిధిగా ఎన్నికైన తర్వాత డబ్బులు దోచుకునే వాడు కాదు అభివృద్ధికి దోహదపడే వాడే లీడర్ అని తమ్మడపల్లి సిపిఐ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి చల్లం పాండు రంగారావు అన్నారు. శుక్రవారం గ్రామంలో ఆయన గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. తన పాటలతో జనాలకు ప్రజా ప్రతినిధి ఎలా ఉండాలో కనువిప్పు కల్పించారు. ఎన్నికల సమయంలో మద్యం డబ్బు పంచితే అభివృద్ధి ఉండదని డబ్బు మద్యం తీసుకోకుండా ఓటు వేసిన తర్వాత ప్రశ్నించాలని ఆయన ప్రజలకు వివరించారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అది గ్రామ ప్రజలు గుర్తుంచుకోవాలని సూచించారు. డబ్బులు తీసుకోకుండా ఓటు వేయండి తర్వాత అభివృద్ధిని చూడండి అంటూ నినదించారు. ప్రజా ప్రతినిధిని ప్రశ్నించాలంటే డబ్బులు తీసుకోవద్దని తనను సర్పంచ్ గా ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధి పరుగులు పెడుతుందని ఈ సందర్భంగా తమ్మడపల్లి గ్రామ ప్రజలకు సూచించారు.

## అమీనాబాద్ సర్పంచ్‌గా విజయకేతనం ఎగరవేస్తా



**అనంతగిరి, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో అమీనాబాద్ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీనీ అదరించాలని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి చిలకమూడి సంధ్య శ్రీనివాసరావు కోరారు.మండలంలోని అమీనాబాద్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థినిగా పార్టీ శ్రేణులు,మద్దతుదారులతో కలిసి నామినేషన్ వేసిన అనంతరం గ్రామంలో ప్రచార కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలైన ఆరు గ్యారంటీల అమలు,ఉచిత విద్యుత్,సన్నబియ్యం,వరి మద్దతు ధర,బోనస్,రుణమాఫీ,మహిళలకి వడ్డీలేని రుణాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.గ్రామంలో త్రాగు నీటి సౌకర్యం,సీసీ రోడ్లు,సైడ్ డ్రెయినేజీ,అంతర్గత రోడ్ల నిర్మాణం చేపడుతానని,వీధి దీపాలు ఏర్పాటు చేసి గ్రామాన్ని స్వచ్ఛ పరిశుభ్రతగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.గ్రామంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచులు విశేశ్వారవు,కోటేశ్వరరావు అండదండలతో,ప్రజల ఆదరణతో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పేదవారికి అందేలా కృషి



**మునుగోడు, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి పేదవారికి అందేలా కృషి చేస్తాననీ కల్వలపల్లి సర్పంచ్ అభ్యర్థి పగిడిమర్రి కవిత నరసింహ ఓటర్లకు తెలిపారు. శుక్రవారం ఆమె మండలంలోని కల్వలపల్లి గ్రామంలో తమ ప్యానెల్ వార్డు సభ్యులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించా రు. గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజల నుంచి ఆశీర్వాదాలు, మద్దతుకోరారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహ కారంతో గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం, రహదారుల మెరుగుదల, పేద కుటుంబాలకు అందేలా కృషీ చేస్తానని తెలిపార్.మహిళల ఆర్థికబలం మరియు యువతకు ఉపాధి అవకాశాలే మా లక్ష్యం అని తెలిపారు. మీ ఒక ఓటు గ్రామ భవిష్య త్తును మార్చగలదనీ అభివృద్ధి, నమ్మకం, సేవ పట్ల నిబద్ధతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళా సంఘాలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కవిత నరసింహకు సంఘీభావం తెలిపారు.

## గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా



**బీబీనగర్,మేజర్,న్యూస్:** బీబీనగర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం సూర్య దినపత్రికతో మాట్లాడుతూ గ్రామాభివృద్ధే తనలక్ష్యమని,ప్రజలు ఇచ్చే విశ్వాసం,మద్దతుతో గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.గ్రామ ప్రజలతో కలిసి గ్రామాభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు.గ్రామాభివృద్ధి దిశగా తాను చేసిన ప్రణాళికలను అమలు చేయడానికి ప్రజల ఆశీ ర్వాదం అవసరమని కోరారు.యువతలో ఉన్న ఉత్సాహం,గ్రామాభివృద్ధిపై ఉన్న మమకారం తనను ఎన్నికల రంగంలోకి తీసుకు వచ్చిందని తెలిపారు.గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దడానికి కష్టపడి పని చేస్తానని ఆయన తెలిపారు.మీ అమూల్యమైన ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మల్లు వెంకటనర్సింహారెడ్డి జీవితం అందరికీ ఆదర్శనీయం..

**ఎంవిఎన్ ట్రస్ట్ సేవలను వినియోగించుకోవాలి**

**ప్రతియేటా ఉచిత మోకాలు చిప్ప ఆపరేషన్లు చేయడం అభినందనీయం..**

**ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లారావు..**

**ఆయన స్ఫూర్తిని కొనసాగించేందుకే సేవా కార్యక్రమాలు : డాక్టర్ మల్లు అరుణ్ రెడ్డి**

**సేవా కార్యకమాల్లో సత్యావతి హాస్పిటల్ భాగస్వామ్యం : డాక్టర్ రాం మనోహర్**

**ఘనంగా మల్లు వెంకట నరసింహారెడ్డి 24 వర్ధంతి**



**నలగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్:** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మల్లు వెంకట నరసింహారెడ్డి జీవితం అందరికీ ఆదర్శనీయమని,ఆయన అందించిన పోరాట స్ఫూర్తిని,మానవత విలువలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు అన్నారు.శుక్రవారం నల్లగొండలోని సత్యావతి హాస్పిటల్ లో మల్లు వెంకట నరసింహారెడ్డి 24వ వర్ధంతి సందర్భంగా ఆమె మనవడు, ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ మల్లు అరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో 94 సంవత్సరాల వృద్ధుడికి ఉచిత మోకాలు చిప్ప మార్పిడి ఆపరేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం వి ఎన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన పుల్లారావు మాట్లాడుతూ ఎం వి ఎన్ జీవితమంతా త్యాగాలమాయం అంటూ జీవితాంతం నిరుపేదల కోసం అభ్యున్నతి కోసం పరితపించారని గుర్తు చేశారు. ఆయన చరిత్రను మర్చిపోకుండా భవిష్యత్ తరాలకు అందించేందుకు ఆయన పేరుతో నిర్వహించే సేవా కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు.ప్రతీ యేటా వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఉచిత మోకాలు మార్పిడి ఆపరేషన్ అభినయమన్నారు.ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరారు. ఎం వి ఎన్ మనవడు,ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు మల్లు అరుణ్ రెడ్డి మాట్లాడుతూ సాయుధ పోరాట యోధుడు ఎంవిఎన్ తన జీవితాన్ని అట్టడుగు వర్గాల కోసం ధరపోసిన గొప్ప నాయకుడు అన్నారు.గొప్ప వ్యక్తుల స్ఫూర్తిని ముందుకు తీసుకు పోయందుకు ఇలాంటి కార్యక్రమం దోహద పడతాయని భావిస్తున్నట్లు చెప్పారు.అందుకే ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ లోనూ మరింత ముందుకు తీసుకుపోతామని,ఇందుకు సంపూర్ణ సహకారం అందిస్తున్న సత్యవతి హాస్పిటల్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. సత్యావతి హాస్పిటల్ ఎండి డాక్టర్ రాంమనోహర్ మాట్లాడుతూ మల్లు వెంకట నంసింహారెడ్డి స్ఫూర్తిగా ఎన్నో కార్యక్రమాలు ప్రతీ సంవత్సరం చేయడం చాలా సంతోషకరమన్నారు.అందులో మాసత్యవతి హాస్పిటల్ భాగస్వామ్యం కావడం ఇంకా సంతోషంగా ఉన్నదని,మేము కూడా అనేక సేవా కార్యక్రమల్లో పాల్గొంటున్నామని చెప్పారు. ఉచిత మెడికల్ క్యాంపులు, నిరుపేదలకు ఉచిత సర్వీస్ నుఅందిస్తున్నామని వివరించారు.ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి పీ.నర్సిరెడ్డి మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రతినెల మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని అలాగే మల్లు వెంకట్ నరసింహ రెడ్డి వర్ధంతి సందర్భంగా పేద ప్రజలకు ఉచిత మోకాలు చిప్ప మార్పిడి నల్లగొండలోని సత్యవతి హాస్పిటల్ లో వారి మనవడు మల్లు అరుణ్ కుమార్ రెడ్డి చేస్తున్నారని చెప్పారు.డాక్టర్ అరుణ్ కి సత్యవతి హాస్పిటల్ యజమాన్యానికి ఎంబీఏ విజ్ఞాన కేంద్రం తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. వైద్య సేవలు కాకుండా విద్యార్థులకు కరాటే ఉచిత కంప్యూటర్ శిక్షణ, మహిళలకు టైలరింగ్,క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. మా సంస్థ చేస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ చైతన్య, డాక్టర్ సంపద,సత్యవతి వైద్యశాల ఎండిసత్యనారాయణ, కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్యాకల్టీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ బరిలో నిలిచిన అభ్యర్థులకు అవగాహన..



**సూర్యాపేట, మేజర్ న్యూస్:** మొదటి విడతలో గ్రామపంచాయితీ ఎన్నికలు జరగనున్న సూర్యాపేట మండల పరిధి గ్రామపంచాయతీ ఎన్నికల గ్రామాలలో సర్పంచి, వార్డు అభ్యర్థులు ఖరారు కావడం జరిగింది, ఈ సందర్భంగా కరారైన అభ్యర్థులకు సూర్యాపేట మండల పరిషత్ కార్యాలయం నందు ఎన్నికల నియమావళి పట్ల, ఖర్చుల నిర్వహణ, ప్రచారము, సమయపాలన అంశాలపై శుక్రవారం రోజున అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ సమావేశం నందు ఎన్నికలబరిలో ఉన్న అభర్థులకు సూచనలు, నియమ నిబంధనలతో కూడిన పుస్తకాన్ని అందించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా ఎన్నికల పరశీలకులు రవి, జిల్లా ఎస్పీ నర్సింహ సూర్యాపేట డివిజన్ ఆర్డిఓ వేణుమాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ బరిలో నిలిచిన అభ్యర్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని తప్పులు జరగకుండా చూసుకోవాలని సూచించారు, ఎన్నికల నియమాలు పట్ల అవగాహన పెంచుకోవాలని కోరారు. పరిమితికి మించి ఖర్చులు పెట్టవద్దని ప్రతి దానిని ఎన్నికల పరిశీలకులు గమనిస్తూ ఉంటారని సూచించిన నిబంధనల ప్రకారం ఖర్చులు పెటట్టకోవాలని కోరారు, సమయపాలన ముఖ్యమని సూచించారు. అనంతరం ఎస్పీ నరసింహ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, ఎన్నికల బరిలో అంతా సొంత ఊరు వారి ఉంటారు కాబట్టి వ్యక్తిగత విమర్శలు చేసుకోవద్దని ప్రచార సమయంలో ఒకరికొకరు ఎదురుపడి సమస్యలు తెచ్చుకోవద్దని సూచించారు. ఎన్నికలు జరిగే పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల పరిధి 200 మీటర్ల పరిధి ఆంక్షలు అమలులో ఉంటాయని ఆంక్షలకు తగినట్లుగా నడుచుకోవాలని అన్నారు. ఫలితాలు అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేవని ఎవరు కూడా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని సూచించారు. బాణాసంచా పేల్చడం, డిజె లు ఉపయోగించడం నిషిద్ధమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ ఆర్డిఓ వేణుమాధవ్, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యాపేట ఎమ్మార్వో కృష్ణయ్య, ఎంపీడీవో బాలకిషన్ రూరల్ ఎస్సై బాలు నాయక్, మండలాధికారులు, ఎన్నికల విధుల సిబ్బంది ఉన్నారు,

## గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా...!



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** గ్రామ సర్పంచ్ అంటే ఎన్నికల ముందు హడావిడి చేసి గెలిచిన తర్వాత అభివృద్ధిని గాలికి వదిలేసి ఎన్నికల్లో ఖర్చు చేసిన దానికి రెట్టింపు సంపాదించే నాయకులు మాత్రమే మనకు కనిపిస్తారు. కానీ ఆయన విద్యార్థి దశ నుండే పొరుగు వారికి సహాయపడే గుణం. ఆపదలో ఉన్న వారిని ఆదుకునే మనస్తత్వం. ఏ సమయంలో అన్నా అని పిలిచినా వెన్నంటే ఉండే ఆత్మీయుడు. కష్టాలు ఉన్నాయంటే చల్లించి పోతారు. ఓట్లతో గెలిచినవారు నాయకుడు కాదు ప్రజల కష్టసుఖాల్లో తోడుండేవాడే నాయకుడు ప్రత్యక్ష ఉదా హరణ పులిమామిడి నర్సిరెడ్డి. ప్రజల చేత ప్రత్యక్షంగా అనుకోబడిన ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలని అదేంటో రాజకీయ నాయకులకు చూపించడానికి యరగండ్లపల్లి గ్రామ సర్పంచిగా పోరుకు సిద్ధమయ్యారు పులిమామిడి నర్సిరెడ్డి. శుక్రవారం గ్రామంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. యువ నాయకునిగా సామాజిక కార్యకర్తగా గ్రామం లో అనేక సేవా కార్యక్రమాలు పులిమామిడి నర్సిరెడ్డి సొంతం. గుడికి, బడికి గోపురాలకు చదువు కునే యువతకు ఆర్థికంగా నేనున్నానంటూ వెన్నుతట్టే ఆత్మీ యుడు. కొన్ని సంవత్సరాలుగా గ్రామయువతతో మమేకమై మహిళలకు సాంప్రదాయం నృత్యాలపై కోలాట జానపద వంటివి నేర్చుకోవడానికి గ్రామ పెద్దన లాగా మహిళలకు ఆర్థిక సహాయం చేసిన ఆత్మీయుడు నర్సిరెడ్డి. ఎన్నికలు వస్తున్నాయంటే హడావిడి చేసే వ్యక్తి కాదు. రాత్రికి రాత్రే ప్రజానాయకుడు అవ్వా లని తిరిగే నాయకులు కాదు. విద్యార్థి దశ నుండే స్నేహితులకు ప్రజలకు ప్రశ్నించే తత్వాన్ని నేర్పిన నేర్పరి. ప్రజల సమస్యలపై ఎలుగెత్తి చాటే గొప్ప మానవతావాది. ఆపద వస్తే చాలు అరక్షణం ఆలోచించకుండా జనాల్లోకి పరిగెడతాడు. తరగని యూత్ సభ్యుల అండ పులిమామిడి నర్సిరెడ్డి సొంతం. గ్రామం అంటే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని యువతకు సరైన ఉద్యోగ అవ కాశాలు కల్పించడంలో ప్రజా ప్రతినిధులు కీలకపాత్ర పోషించాలని నర్సిరెడ్డి తెలిపారు. గ్రామ ప్రజలు భారీ మెజార్టీతో తనను గెలిపిస్తే మండలంలోనే యరగండ్లపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని ఈ మేరకు పులిమామిడి నరసింహారెడ్డి హామీ ఇస్తున్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న రాపోలు యాదగిరి



**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోయేందుకు కృషి చేస్తానని శివన్నగూడ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రాపోలు యాదగిరి గడపగడపకు ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. శుక్రవారం గ్రామంలో యువత గ్రామ ప్రజలతో మమేకమై ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అభివృద్ధికి ఓటేయాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.శివన్నగూడ గ్రామ అభివృద్ధికి సంబంధించి ఎప్పుడు సిద్ధంగా ఉంటానని రాపోలు యాదగిరి స్పష్టం చేశారు. గ్రామ యువత, సీనియర్ నాయకులు ప్రజలతో కలిసి ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు.

## నేడు ప్రత్యేక సమావేశం



**మునుగోడు,మేజర్ న్యూస్:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారంశనివారం ఉదయము 9.00 గం.లకు గ్రామ పంచాయతీ ఎన్నికలకు కేటాయించబడిన ప్రిసైడింగ్ ఆపీసర్లు, స్టేజ్ -2 రిటర్నింగ్ ఆఫీసర్లకు, జోనల్ ఆఫీసర్లకు మండల కేంద్రంలోని చండూర్ రోడ్డులో సత్య ఫంక్షన్ హాల్లో 2వ విడత శిక్షణా కార్యక్రమము ఇవ్వబ డునని సహాయక జిల్లా ఎన్నికల అథారిటీ అధికారి గంగుల యుగంధర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అందరూ ప్రిసైడింగ్ ఆఫెసర్లు, స్టేజ్-2 రిటర్నింగ్ ఆఫీసర్లకు, జోనల్ అధికారులు సకాలంలో హాజరు కాగలరు అని తెలిపారు.అనంతరం మధ్యాహ్నం 2.00గం.లకు మునుగోడు మండలములోని అన్ని గ్రామ పంచాయతీలకు పోటీ చేయు సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ప్రత్యేక సమావేశము కలదని సత్య ఫంక్షన్ హాల్, చండూర్ రోడ్డు మునుగోడు నందు ఏర్పాటు చేయనైనదన్నారు. కావున అందరు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## పుట్టిన ఊరికి సేవ చేసే అవకాశం ఇవ్వండి

**రామన్నపేట, మేజర్ న్యూస్:**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో రెండో విడత సర్పంచ్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయ వేడి చోటు చేసుకుంది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా కూనూరు సాయి కుమార్ గౌడ్ బరిలో నిలుస్తున్నారు. గ్రామ అభివృద్ధి పట్ల ఉన్న ప్రేమ, ప్రజల సమస్యల పట్ల ఉన్న నిబద్ధతే తనను ఎన్నికల రణరంగంలోకి తెచ్చిందని ఆయన పేర్కొన్నారు. బోగారం గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఇంటింటి ప్రచారం మ్నొదలు పెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ పేదలను ఆదుకోవడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటానని, ఎవరికి ఏ కష్టం వచ్చిన ఏ సమయంలోనైనా నేను అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.సాయికుమార్ అభ్యర్థిత్వానికి మరింత బలం చేకూర్చేందుకు మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామము నలుమూలల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఓటర్ఇంటికి చేరుకొని సాయికుమార్ ఇప్పటి వరకు చేసిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తులో అమలు చేయబోయే పథకాల గురించి వార్డు ప్రజలకు వివరించారు. ప్రజల నుండి అనుహ స్పందన లభిస్తుంది ఇంకా ఉత్సాహపూరితంగా ప్రచారంలో దూసుకెళ్తున్నారు.